**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**ప్రచురణార్థం/ ప్రసారార్థం:**

**విజయవాడ,**
**తేది : 23.10.2018**

## పంచాయితీలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలి

పంచాయితీలకు మూడు నెలల్లో ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ హర్షం వ్యక్తం చేస్తున్నది. ఈ తీర్పు రాష్ట్ర ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలకు చెంపపెట్టు.

పంచాయితీ పాలకవర్గాలకు ఆగస్టులోనే గడువు ముగిసినప్పటికీ సకాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకుండా రాజకీయ కారణాలతో స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగిస్తున్నది. దీని కోసం జివో నెం. 90 ను విడుదల చేసింది. నేడు రాష్ట్ర హైకోర్టు ఆ జివోను రద్దు చేస్తూ ఇచ్చిన తీర్పు స్థానిక సంస్థలకు 73, 74 సవరణల ద్వారా రాజ్యాంగం కల్పించిన హక్కులు కాపాడడానికి దోహదపడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే హైకోర్టు తీర్పును గౌరవించి కాలయాపన చేయకుండా పంచాయితీలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) డిమాండ్ చేస్తున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి